విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల | శనివారం 25 జనవరి 2025 | పేజీలు : 6వెల : 2.00


## మహిళా దొంగ అరెస్ట్ రూ.15.50 లక్షల విలువైన నగలు స్వాధీనం




ఆర్టీసీ బస్సుల్లో చోరీలకు పాల్పడుతున్న మహిళా దొంగను హనుమకొండ పోలీసులు అరెస్టు చేశారు. ఆమె వద్ద రూ.15.50 లక్షల విలువైన 188 గ్రాముల బంగారు నగలు స్వాధీనం చేసుకున్నారు.హనుమకొండ పీఎస్?లో గురువారం ఏసీపీ దేవేందర్ రెడ్డి వివరాలు వెల్లడించారు. వరంగల్ సిటీలోని శివనగర్ కు చెందిన కట్రోజు విజయ భర్త కార్పెంటర్. పని చేయగా వచ్చిన డబ్బులు అతడు మద్యానికి ఖర్చు చేస్తుండటంతో ఇంటి అవసరాలకు ఇబ్బందులు ఎదురవుతుండగా.. ఈజీగా డబ్బులు సంపాదించాలని విజయ ప్లాన్ చేసింది. బట్టల షాపుల్లో చీరలు దొంగిలించడంతో పాటు బస్సులు, రైళ్లు, ఆటోల్లో ఒంటరి ప్రయాణికులను టార్గెట్ గా చేసుకుని చోరీలు చేస్తుంది. వివిధ ప్రాంతాల్లో 14 చోరీలు చేసి, పలుమార్లు జైలుకెళ్లి వచ్చింది. అయినా తీరు మార్చుకోలేదు. హనుమకొండ టైలర్? స్ట్రీట్? లో చోరీ సొత్తును అమ్మేందుకు వెళ్తుండగా పోలీసులు పట్టుకుని విచారించగా చోరీలు చేసినట్టు ఒప్పుకుంది. నిందితురాలిని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన హనుమకొండ సీఐ సతీశ్?, క్రైమ్ ఎస్ ఐ కిషోర్, అడ్మిన్ ఎస్ఐ అశోక్ కుమార్, సిబ్బందిని ఏసీపీ అభినందించారు.

## నిజామాబాద్ జిల్లాలో ప్రైవేటు స్కూల్ బస్సు బోల్తా




నిజామాబాద్ జిల్లా నవీపేట్ మండలంలోని నాడపూర్ గ్రామశివారులో ప్రైవేటు స్కూల్ బస్సు బోల్తా పడింది. ఉదయం 30 మంది పిల్లల్ని నాడపూర్ నుంచి నవీపేట్ కు తీసుకువస్తుండగా పొలాల్లోకి వెళ్లి పడిపోయింది. ఈ ప్రమాదంలో 30 మంది పిల్లలు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. మండల కేంద్రానికి చెందని సాహితి స్కూల్ బస్సును క్లీనర్ భోజన్న నడపడంతోనే ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు. బస్సు బోల్తా పడగానే కమలాపూర్ గ్రామస్తులు వచ్చి బస్సులోంచి విద్యార్థులను బయటకు తీశారు.డ్రైవర్ కు బదులు క్లీనర్ డ్రైవింగ్ చేయడంతో ప్రమాదం జరిగిందన్నారు. దీంతో పాటు ఆర్అండ్ బీ రోడ్డును కబ్జా చేసి పొలం చేస్తున్న వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. సంఘటన స్థలానికి నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్, ఏఎస్ఐ మోహన్ రెడ్డి ఘటన జరిగిన తీరును పరిశీలించారు.

## మౌని అమావాస్యకు 10 కోట్ల మంది భక్తులు




సనాతన హైందవ వేడుక మహా కుంభమేళాకు మౌని అమావాస్య రోజున 10 కోట్ల మంది భక్తులు వస్తారని యూపీ ప్రభుత్వం అంచనా వేస్తోంది. ప్రయాగ్ రాజ్‌లో వైభవోపేతంగా జరుగుతున్న మహా కుంభమేళాలో యోగులు, అఘోరాలు, సిద్ధులు, భక్తుల పుణ్య స్నానాలు కొనసాగుతున్నాయి.మౌని అమావాస్య రోజున ఎలాంటి అవాంఛనీయ ఘటన జరుగకుండా, భక్తుల సౌకర్యార్థం ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ట్రాఫిక్, జనసందోహాలను క్రమబద్ధీకరించేందుకు ప్రత్యేక సిబ్బందిని వినియోగించనుంది

# కమలాపూర్‌లో ఉద్రిక్తత..

## కౌశిక్‌రెడ్డిపై టమాటాలతో దాడి



కమలాపూర్ గ్రామసభలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై కాంగ్రెస్ శ్రేణులు టమాటాలు విసిరారు.ప్రతిగా బీఆర్ఎస్ కార్యకర్తలు కుర్చీలతో దాడి చేశారు. దీంతో, అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కరీంనగర్‌లో మరోసారి రాజకీయం రసవత్తరంగా మారింది. కాంగ్రెస్ కార్యకర్తలు, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అనే విధంగా మరోసారి దాడి జరిగింది. నేడు కమలాపూర్‌లో గ్రామసభ జరుగుతున్న సమయంలో అక్కడికి కౌశిక్ రెడ్డి వచ్చారు. సభలో కౌశిక్ రెడ్డి మాట్లాడుతుండగా.. కాంగ్రెస్ శ్రేణులు అత్యుత్సాహం ప్రదర్శించాయి. కాంగ్రెస్ కార్యకర్తలు కౌశిక్ రెడ్డిపైకి టమాటాలు విసిరారు. దీంతో..కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తల వద్ద వాగ్వాదం జరిగింది. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై దాడి చేయడంతో? బీఆర్ఎస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ప్రతిగా కాంగ్రెస్ కార్యకర్తలపైకి కుర్చీలు విసిరారు. దీంతో, ఇరు వర్గాల మధ్య తోపులాట జరిగింది. వెంటనే అక్కడున్న పోలీసులు ఇరు వర్గాలను అడ్డుకున్నారు. అనంతరం, ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వడంతో భారీ సంఖ్యలో పోలీసులు గ్రామసభ వద్దకు చేరుకున్నారు.

## డ్యూటీకి రాని డాక్టర్లకు షోకాజ్‌లు



రోగులకు వైద్య సేవలు అందించాల్సిన డాక్టర్లు సెలవు పెట్టకుండా విధులకు గైర్హాజరు అవడంపై యాదాద్రి భువనగిరి కలెక్టర్ హనుమంతరావు సీరియస్ అయ్యారు.చౌటుప్పల్ పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యులు, సిబ్బంది హాజరు పట్టిక, ఓపీ రిజిస్టర్, ల్యాబ్, మందుల స్టాక్, డయాలసిస్ కేంద్రాన్ని పరిశీలించారు. సెలవు పెట్టకుండా విధులకు గైర్హాజరైన జనరల్ సర్జన్ వివేక్, నాచురోపతి వైద్యురాలు గీత, కాంపౌండర్లు అశ్విని, మెర్సీకి షోకాజ్ నోటీసులు జారీ చేశారు.వచ్చిన రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. దవాఖానలో ఓపీ, డెలివరీల సంఖ్య చాలా తక్కువగా ఉందని అసహనం వ్యక్తం చేశారు. అత్యవసర సిబ్బంది ఎప్పుడూ అందుబాటులో ఉండాలన్నారు. ఆసుపత్రికి వచ్చిన రోగులను టెస్టుల కోసం ప్రైవేటు ల్యాబ్‌లకు పంపిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వంద పడకల దవాఖానను పరిశీలించి నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ శేఖర్‌రెడ్డి, తాసీల్దార్ హరికృష్ణ, ఆర్ఐ సుధాకర్ రావు, వైద్యురాలు అలివేలు, ఇతర వైద్యసిబ్బందిపాల్గొన్నారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## జనవరి 26 నుంచి నాలుగు పథకాల అమలు




ఎన్నికల్లో ఇచ్చిన హామీల కంటే ఎక్కువ చేస్తున్నామన్నారు. కామారెడ్డి టౌన్‌లోని మటన్? మార్కెట్ కాంప్లెక్స్‌లో షాపులు కేటాయించిన వారికి పత్రాలు అందించారు. 49వ వార్డులో జరిగిన ప్రజాపాలన వార్డు సభలో షబ్బీర్?అలీ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. 26 నుంచి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్? కార్డుల అమలు ఉంటుందన్నారు.ఈ పథకాల అమలులో గ్రామ సభలో కీలకమన్నారు. అభ్యంతరాలను అధికారులు నివృత్తి చేస్తారన్నారు. కొత్త రేషన్? కార్డులు ఇస్తున్నందున పాత రేషన్? కార్డులు తొలగిస్తారనే ప్రచారంలో వాస్తవం లేదన్నారు. 23 ఏండ్ల క్రితం తాను మంత్రిగా ఉన్నప్పుడు మటన్? మార్కెట్? కాంప్లెక్స్ నిర్మాణం జరిగిందని, అప్పటి నుంచి షాపుల కేటాయింపు జరగలేదన్నారు. సమస్య నా దృష్టికి వచ్చినవెంటనే అధికారులతో మాట్లాడి షాపుల కేటాయింపు చేశామన్నారు. మున్సిపల్ ఛైర్?పర్సన్? గడ్డం ఇందుప్రియ, మున్సిపల్ కమిషనర్ స్పందన, డీసీసీ ప్రెసిడెంట్ కైలాస్ శ్రీనివాస్ రావు, కౌన్సిలర్ కన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మన వార్త నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన



**-భద్రాద్రి కొత్తగూడెం వన్ టౌన్ సిఐ కరుణాకర్...**


**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 24 ( మన వార్త ప్రతినిధి )** మన వార్తా దినపత్రిక నూతన సంవత్సర - 2025 క్యాలెండర్ ను భద్రాద్రి, కొత్తగూడెం వన్ టౌన్ సీఐ కరుణాకర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత్రికేయులు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలుస్తూ సమాజ శ్రేయస్సుకు పాటు పడాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మన వార్త జిల్లా ఇన్చార్జి జక్కుల పాల్గుణ మిగతా రిపోర్టర్లు పాల్గొన్నారు.

## గజ్వేల్ లో బీజేపీ నాయకులకు ఘన సన్మానం



**గజ్వేల్ జనవరి 24(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండల బీజేపీ అధ్యక్షులు వంజల అశోక్ గౌడ్, కుకునూరుపల్లి మండల అధ్యక్షులు అనుముల సంపత్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు చెప్యాల వెంకట్ రెడ్డి నూతన బాధ్యతలు తీసుకున్న సందర్భంగా గజ్వేల్ లో శుక్రవారం శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపిన ఎస్సీ మోర్చా సిద్దిపేట జిల్లా అధ్యక్షులు నత్తి శివకుమార్ మాట్లాడుతూ బీజేపీ శ్రేణులు పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని రాబోయే ఎన్నికల్లో బీజేపీ గెలుపుకు పాటు పడాలని అన్నారు గజ్వేల్ మండల బీజేపీ అధ్యక్షుడు అశోక్ గౌడ్, బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు వెంకట్ రెడ్డి, కుకునూర్ పల్లి మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు సంపత్ రెడ్డికి చిరు సన్మానం చేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ గజ్వేల్ పట్టణ సీనియర్ నాయకులు మద్దురి నరసింహ ముదిరాజ్, మండల సీనియర్ నాయకులు భీమ్ కుమార్, డోకి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ



**గజ్వేల్ జనవరి 24,( మన వార్త ప్రతినిధి జీ మురళి)**ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి హరీష్ సహకారంతో సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం కొల్గురు గ్రామనికి చెందిన పురం ఆంజనేయులు పోచయ్య కు 22,000/-రూపాయలు మరియు గౌడుగు పద్మ స్వామి 19,500/- మరియు మల్లం మంగమ్మ %ఎ/శీ% మల్లయ్య కు 9,000/- రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులు గ్రామ మాజీ ఎంపీటీసీ జ్యోతి స్వామి ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమం లో పాల్గొన్న వారిలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ గొల్ల స్వామి, గ్రామ బిఆర్ఎస్ ప్రెసిడెంట్ ఎర్రవల్లి నరేష్ గౌడ్,నాయకులు పురం ఆంజనేయులు,దామగాళ్ల ప్రభాకర్, పురం అనిల్,నిమ్మరాజ్ సత్తయ్య, గౌడుగు సత్తయ్య,కుమ్మరి కిష్టయ్య, గౌడుగు కిష్టయ్య, గౌడుగు రఘుపతి, కమ్మరి రాంచంద్రం,నిమ్మరాజ్ నవీన్,గౌడుగు నర్సిములు, అంతగౌని సత్తయ్య,జీడిపల్లి రాజు,మాసంపల్లి ఆంజనేయులు వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.

### సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన కౌన్సిలర్ వరలక్ష్మి కనకయ్య



**గజ్వేల్ జనవరి 24(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ లోని 3 వ వార్డులో శుక్రవారం నూతనంగా సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి తో కలిసి భూమి పూజ చేసిన కౌన్సిలర్ వరలక్ష్మి కనకయ్య మాట్లాడుతూ 1)గట్టు కొమరయ్య ఇంటి నుండి పూదరి నర్సింలు ఇంటి వరకు 1000000/ అక్షరాలా పది లక్షలు. 2) చెంద లక్ష్మయ్య షాప్ నుండి కోదండరాపల్లి స్కూల్ వరకు 1000000/ అక్షరాలా పది లక్షలు మొత్తం 2000000/- ఇరవై లక్షలా రూపాయలు మున్సిపల్ నిధులుకు ఈరోజు కొబ్బరికాయ కొట్టడం జరిగింది.అని అన్నారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జకియొద్దీన్,వార్డ్ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు,యువకులు, మహిళలు, వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### శివదిక్ష అన్నదాన సత్రం అదనపు భవన స్లాబ్ నిర్మాణానికి భూమి పూజా



**వేములవాడ జనవరి 24 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
వేములవాడ పట్టణంలో శివదిక్ష అన్నదాన సత్రం అదనపు భవన స్లాబ్ నిర్మాణానికి పూజా కార్యక్రమం దాత చందుపట్ల దేవేందర్ రెడ్డి వాగ్దేవి విద్యా సంస్థల చైర్మన్ హన్మకొండ సహకారం తో వారి తరుపున ముఖ్య అతిధిగా టెంపుల్ ఇంజనీయర్ రఘనందన్ చే పూజ కార్యక్రమం నిర్వహించి పనులు ప్రారంభం చేశారు. ఈ సందర్బంగా కార్యక్రమంకు దాతగా ఉన్న దేవేందర్ రెడ్డి దంపతులకు రాజన్న ఆశీస్సులు ఏళ్ల వేళల ఉండాలని ట్రస్ట్ నిర్వాహకులు వేడుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు మచ్చ కిషన్,, కోశాధికారి రాపెల్లి శ్రీధర్,, కార్యదర్శి, సామా వీర రమణయ్య, ఇంచార్జి గుంటి కనుకయ్య,, ట్రస్ట్ ఉపాధ్యక్షులు జడల శ్రీనివాస్,, సభ్యులు తుపూకారి సత్తయ్య, కోయినేని అంజయ్య,, చేపూరి గణేష్, కూరగాయల శ్రీశైలం, నామల రాజేశం,,శివ స్వాములు, రేగుల రాజ్ కుమార్, ఇంజనీర్ రాజు స్వామి, మనీష్ స్వామి పాల్గొన్నారు.

## సి సి సి, నేలమ్మ మహిళ రైతుల పరస్పర సహకార సంఘం ఆధ్వర్యంలో ఎంపియుపిఎస్

# ఆర్ అండ్ ఆర్ వన్ పాఠశాలలో ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం



**గజ్వేల్ జనవరి 24(మన వార్త ప్రతినిధి జీ మురళి)**సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని ఆర్ అండ్ ఆర్ కాలనీ పల్లెపహాడ్ లో సి సి సి, నేలమ్మ మహిళ రైతుల పరస్పర సహకార సంఘం ఆధ్వర్యంలో ఎంపియుపిఎస్ ఆర్ అండ్ ఆర్ వన్ పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా సందర్భంగా పాఠశాల విద్యార్థులకు బాలిక విద్యా ప్రాముఖ్యత అనే అంశం పైన వ్యాసరచన పోటీలు నిర్వహించినారు. అనంతరం వ్యాస రచన పోటీలో పాల్గొన్న విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందించినారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మహాదేవుని భాస్కర్, మాట్లాడుతూ సిసిసి తరఫున ఇలాంటి మంచి కార్యక్రమానికి తమ స్కూలు ఎంపిక చేసుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. బాలికలు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని అన్నారు. సిసిసి కో ఆర్డినేటర్ శ్వేత, నేలమ్మ మహిళ రైతుల పరస్పర సహకారం కోశాధికారి సుజాత మాట్లాడుతూ జాతీయ బాలిక దినోత్సవం ను ప్రతి సంవత్సరం జనవరి 24న జరుపుకుంటామని తెలిపారు. బాలికలకు వారి హక్కుల గురించి అవగాహన కల్పించడం, వారి విద్య, ఆరోగ్యం, పోషకాహారం ప్రాముఖ్యత గురించి తెలియజేయడం జరిగింది. గతంలో బాలికలకు విద్య అవకాశాలు చాలా తక్కువగా ఉండేవని, ఆ పరిస్థితి నేడు మారి బాలికలకు సమానంగా విద్యా అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు.మనకు అందుబాటులో ఉన్న అవకాశాలను సమర్థవంతంగా వినియోగించుకుంటూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని, బాలికలు ఈ రంగంలో రాణించలేరు అనే అపోహలను తొలగించే దిశగా బాలికలంతా విద్య, వైద్యం, క్రీడలు,సాంస్కృతిక, మొదలైన వివిధ అన్ని రంగాలలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. మహిళలకు ప్రోత్సాహం ఉంటే ఏ రంగమేదైనా దూసుకుపోగలమని నేటి మహిళలు నిరూపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, మంజుల, ఆర్ రేణుక, ఎం ప్రభావతి, బి గీతా మాధురి, సిహెచ్ శ్వేత, శ్రీకరి, సి సి సి దుర్గయ్య, రిపోర్టర్ బాబు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## దాతల సహకారంతో పాఠశాల మరింత అభివృద్ధి



**-ప్రధానోపాధ్యాయురాలు: కంకణాల నీరజ..**

**శంకరపట్నం:జనవరి24 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**ఈ విద్యాసంవత్సరం పాఠశాలకు సంబంధించి అందుబాటులో ఉన్న వనరులు,దాతలు,స్థానికుల ప్రోత్సాహంతో పాఠశాల అభివృద్ధికి దాదాపు ఒక లక్ష రూపాయలతో వివిధ రకాల పాఠశాలకు అవసరమయ్యే సామగ్రి,మౌలిక సదుపాయాల కల్పన కు ఉపయోగించినట్లు అందులో పాఠశాల సిబ్బంది కూడా రూ. 25వేలకు పైగా వెచ్చించడం చాలా సంతోషదాయకం అని మొలంగూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కంకణాల నీరజ అన్నారు. శుక్రవారం పాఠశాల తెలుగు ఉపాధ్యాయురాలు శ్రీమతి ఆదిలక్ష్మి గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన క్రీడా పోటీల విజేతలకు బహుమతులు అందజేయడానికి సంసిద్ధత వ్యక్తం చేసినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నీరజ,ఆదిలక్ష్మికి బొకె ఇచ్చి అభినందనలు తెలియచేసారు. ఈ సందర్భంగా శ్రీమతి ఆదిలక్ష్మి మాట్లాడుతూ,, ప్రధానోపాధ్యాయురాలు,తోటి ఉపాధ్యాయ బృందం అందిస్తున్న స్ఫూర్తి,ప్రోత్సాహంతో ప్రేరణ పొంది ఈ బహుమతులు అందచేస్తున్నట్లుగా తెలిపారు. ఆదిలక్ష్మికి పాఠశాల ఉపాధ్యాయ బృందం ధన్యవాదాలు తెలియచేసారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు నీరజ మాట్లాడుతూ,,పాఠశాల విద్యార్థుల విద్యాభివృద్ధికి,విద్యార్థుల సంఖ్యను పెంచడానికి కంకణ బద్దులమై అందరం ఒక లక్ష్యం తో పని చేస్తున్నామని తెలిపారు. తమకు సహకరించడానికి ముందుకు వచ్చిన దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే కాలంలో కూడా ఇదే లక్ష్యంతో పనిచేస్తామని ప్రధానోపాధ్యాయులు నీరజ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసరావు దేశ్ ముఖ్,బాబు,శారదా, భాగ్యలక్ష్మి,లక్ష్మి, సునీతా,సరిత,సుమలత పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం



**వేములవాడ జనవరి 24 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
పేద ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నూతన రేషన్ కార్డుల మంజూరు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల ఎంపిక కోసం వేములవాడ రూరల్ మండలం వెంకటంపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు, రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ఈ నెల 26 వ తేదీ నుండి ప్రారంభంకానున్నదని వెల్లడించారు. గత పది సంవత్సరాలుగా ప్రజలు కళ్ళు కాయలు కాచేలా ఎదురుచూస్తున్న రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందనితెలిపారు..రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులకు ఇవ్వడం జరుగుతుందని వివరించారు. జనవరి 26 నుండి రాష్ట్రవ్యాప్తంగా రైతులకు రైతు భరోసా కింద రూ. 12 వేలు ఎలాంటి షరతులు లేకుండా రైతులకు ఇస్తామని ప్రకటించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా భూమిలేని నిరుపేద కూలీలకు రూ. 12 వేలు ఇస్తామని వెల్లడించారు. ప్రజా పాలన సమయంలో దరఖాస్తు చేయలేని వారు ప్రత్యేకంగా గ్రామ సభలలో దరఖాస్తు చేసి పోర్టల్లో నమోదు చేయడం జరుగుతుందని వివరించారు. గ్రామ,వార్డు సభల్లో అధికారులు ఓపిగ్గా ఉంటూ ప్రజలందరికీ సహాయ సహకారాలు అందించాలని సూచించారు. నాలుగు గోడల మధ్య దరఖాస్తులు పరిశీలించకుండా ప్రజల మధ్య చర్చించి నిజమైన అర్హులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు..అర్హులను ఏ ఒక్కరికి కూడా అన్యాయం జరగదాని తెలిపారు. గతంలో ఆనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఇందిరమ్మ ప్రభుత్వన్నీ మీరు ఆశీర్వాదలు అందజేశారనీ అన్నారు. శ్రీ పాద ఎల్లంపల్లి ప్రాజెక్టు పరిధిలో ఫాజిల్ నగర్, చందుర్తి ప్రాజెక్టుల నిర్మాణం 2009 మునుపే మన ప్రాంతంలో అన్ని ప్రాజెక్టులు పూర్తిచేసుకున్నాం అన్నారు. గత పది సంవత్సరాలుగా పడవు పడ్డా ప్రాజెక్టులను మీ బిడ్డా పూర్తి చేస్తున్నాడనీ తెలిపారు. గెలిచిన సంవత్సరం లోనే మర్రిపల్లి ప్రాజెక్ట్ పనులను ప్రారంభం చేసుకున్నాం ఆ ప్రాజెక్ట్ పూర్తి అయితే మన ప్రాంతంలో భూగర్భ జలాలు పెరిగి సాగు, త్రాగు నీటికి ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు.. ఆనాడు ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించాలని అనేక పథకాలను అమలు చేయడం జరిగిందనీ తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం దేశంలో ఎక్కడ లేని విధంగా అమలు చేయడం జరుగుతుందన్నారు. పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే కొందరు వాటిని చూసి ఓర్వలేక ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని గత పది సంవత్సరాల లో కనీసం ఒక పేదవాడికైనా రేషన్ కార్డు ఇచ్చిన పాపన పోలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దావోస్ పర్యటనలో 1 లక్ష 79 వేల కోట్లు పెట్టుబడులను తీసుకువచ్చారని దాని ద్వారా 40,000 పై చిలుకు ఉద్యోగాలు లభిస్తాయి అని పేర్కొన్నారు.. రానున్న రోజుల్లో మన ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

### బారి ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరికలు వేములవాడ రూరల మండలం నూకలమర్రి

## హన్మజిపేట గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీలోపెద్ద ఎత్తన చేరికలు



**వేములవాడ జనవరి 24 ( మన వార్త ప్రతినిధి దెబ్బట ప్రవీణ్ )**వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి, హన్మజిపేట గ్రామాలకు చెందిన మాజీ సర్పంచ్ లు,మాజీ వైస్ ఎంపీపీ, మాజీ ఎంపిటీసీలు, మాజీ వార్డు సభ్యులు, సింగిల్ విండో డైరెక్టర్లు సుమారు 200 మంది బిజెపి బిఆర్ఎస్ నాయకులు రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయా గ్రామ శాఖల సమన్వయంతో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.. వారికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు.. పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలన్నా రాష్ట్రంలోని ప్రజలకు న్యాయం జరగాలన్న కేవలం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమైతుందని తెలిపారు.. గత కొన్ని సంవత్సరాలుగా బిజెపి బిఆర్ఎస్ పార్టీలలో సుదీర్ఘ కాలం పనిచేస్తున్న సరైన గుర్తింపు దక్కలేదని అన్నారు..రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కలిసికట్టుగా పనిచేస్తామని తెలిపారు. ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో దావోస్ పర్యటన విజయవంతంగా ముగించుకొని నేడు రాష్ట్రానికి తిరిగి వచ్చారని వారు లక్ష డెబ్బై తొమ్మిది వేల కోట్ల పెట్టుబడులతో సుమారు 49 వేల పై చిలుకు ఉద్యోగాలు లభిస్తాయని తెలిపారు.. ప్రజలు ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మార్చి వారు సుదీర్ఘకాలం పనిచేసిన పార్టీలను వదిలి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరుగుతుందన్నారు.. కొత్త పాత అనే తేడా లేకుండా కలిసికట్టుగా రానున్న ఎన్నికల్లో విజయం లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.

## న్యాయ వాదుల బాల్ బ్యాట్మెంటన్ స్పోర్ట్ సెక్రటరీ టీమ్ విజయం



**కరీంనగర్ జనవరి 24 ( మన వార్త ప్రతినిధి బిక్కు మల్ల రామ్ సాయి )**
కరీంనగర్ జనవరి రిపబ్లిక్ డే ను పురస్కరించుకొని న్యాయవాదుల బాల్ బ్యాట్మెంటాన్ పోటీలను కరీంనగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. శుక్రవారము జిల్లా కోర్టు ఆవరణలోని బాల్ బ్యాట్మెంటన్ పోటీలను ప్రారంభించగా ఏడు టీమ్ లుగా ఏర్పడి పోటీలు జరుగగా ఫైనల్ లో డిజె 11 పై స్పోట్స్ సెక్రెటరీ టీమ్ విజయం సాధించింది. స్పోర్ట్ సెక్రటరీ టీమ్ లో మంద రవీందర్, కొట్టే తిరుపతి, గోనేపల్లి శ్రీనివాస్ , జ్ఞానేశ్వర్, పెంచాల విశాల్, రామాంజనేయులు, నోనూ రాజ్, పేరుక రంగయ్య, ఎం శ్రీధర్ , శేఖర్ ల జట్టు విజయం సాధించింది. డిజే 11 టీమ్ లో సయ్యద్ మోబిన్, జిత్తు సృజాన్ , గొంటి మధు, ఎస్ వేణు, ఆర్ ఈశ్వర్, కొత్త ప్రకాశ్, గుజ్జ సతీష్, ఆర్ దేవేందర్, జూలూరి శ్రీరాములు, గౌతం రాజు లు రన్నర్స్ గా నిలిచారు. కార్యక్రమంలో కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి లు పీవి రాజ్ కుమార్, బెతి మహేందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు. బాల్ బ్యాట్మెంటన్ ఇన్చార్జి గా గుడిపాటి సత్యం రెడ్డి వ్యవహరించారు. విజేతలను రిపబ్లిక్ డే రోజున జిల్లా జడ్జి బి ప్రతిమ బహుమతులను అందజేస్తారు.

## శ్రీదుబ్బరాజేశ్వరస్వామి జాతర గోడ ప్రతి (వాల్ పోస్టర్) ఆవిష్కరణ



**వేములవాడ జనవరి 24 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ రూరల్ మండలంలోని నాగయ్యవల్లిలో శ్రీ దుబ్బరాజేశ్వరస్వామి వారి జాతర గోడ ప్రతి (వాల్ పోస్టర్ )ను శుక్రవారం రాజన్న ఆలయ ఏ.ఈ.ఓ. జి.శ్రవణ్ కుమార్, ఆలయ ప్రధాన అర్చక ఈశ్వర్ సురేష్ శర్మ, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు మాట్లాడుతూ స్వామివారి జాతరలో భాగంగా ఈనెల 28 న మాఘ అమావాస్య రోజున శ్రీ పోచమ్మ అమ్మవారి బోనాలు,ఈనెల 29 బుధవారం రోజున ఉదయం 4 గంటలకు శ్రీ శివ కళ్యాణం, రథోత్సవం కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, ఈ నేపథ్యంలో వేములవాడ, పరిసర ప్రాంతాల ప్రజలు,భక్తులు అధికసంఖ్యలో విచ్చేసి, స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ. ఓ జి .శ్రవణ్ కుమార్ తోపాటుగా, ఆలయ ప్రధాన అర్చక ఈశ్వర్ సురేష్ శర్మ, నాగయ్యపల్లి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు బండి కొండయ్య, గుంటి కొమురయ్య, రొండి శేఖర్,బండి రజనీకాంత్, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## చుంచుపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్



**–సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను నిత్యం అప్రమత్తం చేస్తూ ఉండాలి : ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 24 ( మన వార్త ప్రతినిధి )**ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ గారు చుంచుపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం చుంచుపల్లి పోలీస్ స్టేషన్ పైన ఉన్న డిస్ట్రిక్ట్ సైబర్ క్రైమ్స్ కో–ఆర్డినేషన్ సెంటర్ ను సందర్శించారు.ఇప్పటివరకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో నమోదైన సైబర్ నేరాల వివరాలను అట్టి కేసుల పురోగతిని గురించి అడిగి తెలుసుకున్నారు.ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లాలోని పోలీసు అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం పాటిస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సైబర్ క్రైమ్ కో–ఆర్డినేషన్ సెంటర్ అధికారులకు సూచించారు.కంటికి కనపడకుండా ఆన్లైన్ ద్వారా సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించేలా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు.సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు ఆ ప్రభుత్వం చేస్తూ విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,సైబర్ క్రైమ్స్ ఇన్స్పెక్టర్ జితేందర్,ఎస్సైలు రవి,జుబేదా బేగం మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ దుబ్బరాజేశ్వర్‌స్వామి జాతర్ గోడ ప్రతిని ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**వేములవాడ జనవరి 24 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలంలోని నాగయ్యపల్లిలో ఈనెల 28 నుండి జరిగే శ్రీ దుబ్బరాజేశ్వరస్వామి వారి జాతర గోడ ప్రతి (వాల్ పోస్టర్ )ను శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ముందుగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ను రాజన్న కండువా కప్పి సన్మానించారు. రెండు రోజులపాటు జరిగే శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి జాతరకు రావలసిందిగా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు జిల్లా ఎస్పీని ఆహ్వానించారు.. ఈ కార్యక్రమంలో నాగయ్యపల్లి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు బండి కొండయ్య, గుంటి కొమురయ్య, రొండి శేఖర్,బండి రజనీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమలులో అర్హులకు న్యాయం చేయకుంటే పోరాటమే




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 24 ( మన వార్తా ప్రతినిధి )**ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులను గుర్తించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న గ్రామసభలు లబ్ధిదారులు ఎంపికలో అవకతవకలు జరుగుతున్నాయని,గ్రామ సభలు ప్రజలకు భరోసా ఇవ్వలేదని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు ఆరోపించారు. ఈ సందర్భంగా ప్రకటన విడుదల చేశారు.గ్రామ సభలు ప్రజలకు భరోసా ఇచ్చే విధంగా జరగలేదని అర్హులను గుర్తించడంలో ప్రభుత్వం వైపు నుండి స్పష్టత లోపించడమే ఇందుకు కారణం అని అన్నారు.ప్రజా పాలన దరఖాస్తు చేసుకున్న ఇల్లు రేషన్ కార్డులు లేని ప్రజలు తమకు రేషన్ కార్డు ఇల్లు ఇళ్ల స్థలాలు లేవని స్పష్టంగా పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వం నిర్వహించిన సామాజిక ఆర్థిక సర్వేలో కూడా ఇల్లు ఇళ్ల స్థలాలు లేని వారు మరియు రేషన్ కార్డులు లేని వారిని గుర్తించి వారి ఇళ్ళ ముందు ఫోటోలు కూడా తీశారని దీని వలన ప్రజలు తమకు ఇల్లు రేషన్ కార్డులు మంజూరయ్యాయని సంతోషం వ్యక్తం చేశారని కానీ వార్డు సభలలో పూర్తిస్థాయి అర్హులుగా ఉన్న వారి పేర్లు కూడా రాలేదని దీని వలన ప్రజలు ఆందోళన చెందుతున్నారని ఆయన ఆరోపించారు. అధికారులు ఇంటింటికి వెళ్లి సర్వే చేసి అర్హులు ఎవరో గుర్తించి లిస్టు తయారు చేసినప్పటికీ అర్హుల జాబితాలో పేరు లేని వారిని మరల దరఖాస్తు చేసుకోండి అంటూ మోసం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం నిభందనలు పేరుతో కుదించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.భూమి లేని ప్రతి పేదవాడికి ఈ పథకం వర్తింప చేయాలని డిమాండ్ చేశారు.ఇలా తూతూ మంత్రంగా వార్డు సభల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నామని గొప్పలు చెప్పుకోవడం తప్ప అర్హులకు న్యాయం జరిగే విధంగా సభలు ఉండట్లేదని ఆయన ఆరోపించారు. రాబోయే పంచాయతీ ఎన్నికల జిమ్మిక్కు లాగానే ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహిస్తుంది తప్ప ప్రజలకు లబ్ధి చేకూరేలా ప్రణాళిక బద్ధంగా లబ్ధిదారులు ఎంపిక లేదని ఆయన ఆరోపించారు. దరఖాస్తు విధానం పేరుతో కాలయాపన చేయకుండా అర్హులను గుర్తించి సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారిలో కూడా అర్హులను గుర్తించే ప్రక్రియ చేపట్టి సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.ప్రజలు పెట్టిన దరఖాస్తుకు ప్రభుత్వం జవాబుదారీగా వ్యవహరించాలని సూచించారు.అర్హులకు అన్యాయం జరిగితే ప్రజలను కలుపుకొని పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

## 82 కేజీల గంజాయి పట్టివేత కారుతోపాటు ఇద్దరి వ్యక్తుల అరెస్టు




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 24 ( మన వార్త ప్రతినిధి )**
ఒరిస్సా నుంచి కేరళకు అక్రమ రవాణ అవుతున్న గంజాయి.ఎక్సైజ్,ఎన్ఫోర్స్‌మెంట్,పోలీసులు, ఎస్ఓటీ అనేక రకాల విభాగాలు గంజాయిని అక్రమ రవాణను అడ్డుకుంటున్నారు.ఐనా గంజాయి అక్రమార్కులు శతకోటి ఉపాయాలకు అనంతకోటి మార్గాలు అన్నట్లుగా గంజాయిని అక్రమ రవాణకు శ్రీకారం చుడుతూ ఎక్సైజ్ పోలీసులకుపట్టుబ డుతున్నారు. శుక్రవారం ఒరిస్సా నుంచి కేరళకు కారులో అక్రమంగా తరలివెలుతున్న గంజాయిని ఎక్సైజ్ ఎన్ ఫోర్స్‌మెంట్ పోలీసులుపట్టుకున్నారు.వివరాల్లోకి వెళితే.ఒరిస్సా మల్కాన్‌గిరి జి ల్లా నుంచి కేరళకు అక్రమంగాతరలివెలుతున్న గంజాయిని ఎక్సైజ్ ఎన్ ఫోర్స్‌మెంట్ టీం భద్రాచలం కూనవరం రోడ్డు ఆర్టీఓ చెక్‌పోస్టు వద్ద పట్టుకున్నారు.కారులో చూస్తే మాత్రం ఎక్కడ గంజాయి కనిపించదు. కాని కారు బ్యాక్ సీట్ల వెనుక ప్రత్యేకమైన అరను తయారు చేసి అందులో పాస్టిక్ కవర్లో ప్యాక్ చేసిన తీసుక వెలుతున్నారు.ఈ విషయాన్ని పనిగట్టిన ఎన్ ఫోర్స్ టీమ్ సీఐ సుంకరీ రమేష్ టీం పూర్తి స్థాయిలో తనిఖీలు నిర్వహించి గంజాయి ప్యాకెట్లను బ యటకు తీశారు. వాటిని తూకం వేయగా 82 కేజీలుగా ఉంది. కారుతోపాటు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గంజాయిని తీసుక వెలుతున్న కొట్టపంజు బ కోర్డిన్, అబ్దల్ నిజాద్ అనే వ్యక్తులను అరెస్టు చేశారు. కేసును భద్రాచలం ఎక్సైజ్ పోలీస్‌లకు అప్పగించారు.పట్టుకున్న కారు, రెండు సెల్ ఫోన్లు, గంజాయి మార్కెట్ విలువ రూ.కోటీ ఉంటుందని అంచనా వేశారు. గంజాయిని పట్టుకున్న టీంలో హెడ్‌కానిస్టేబుల్ బాలు, కానిస్టేబుళ్లు సుధీర్,వెంకట్,హరిష్, విజయ్‌లు ఉన్నారు.గంజాయిని పట్టుకున్న టీమ్‌ను ఎక్సైజ్ ఎన్ ఫోర్స్‌మెంట్ డ్కెరెక్టర్ వి.బి. కమలాసన్‌రెడ్డి, ఖమ్మం అసిస్టేంట్ కమిషనర్ గణేష్ అభినందించారు.

## కరాటే లో వేములవాడ విద్యార్థులకు బ్రౌన్ బెల్టులు



**వేములవాడ జనవరి 24 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
వేములవాడ పట్టణంలోని ఓకినావా స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఏడుగురు విద్యార్థులు బ్రౌన్ బెల్టులు లో సాధించినట్లు కరాటే కోచ్ అబ్దుల్ మన్నాన్ తెలిపారు. కరీంనగర్ గురువారం రాత్రి కరీంనగర్లో జరిగిన బ్రౌన్ బెల్టుల గ్రేడింగ్ టెస్ట్ లో కటాస్, కుమితే అంశాలపై ప్రతిభ కనబరిచి బ్రౌన్ బెల్ట్ సాధించిన వారిలో కె. సాయి మనీ హర్షిత్, కె. సాయి మని రూప్, యు, పవన్ రాజ్ , సిహెచ్ సూర్య సుశీల్, జి. వివేక శ్రీ, వి. శి వహిత, వి. శ్రీహర్స ఉన్నారు. వీరికి ఓకినావా కరాటే స్కూల్ తెలంగాణ చీఫ్ కే వసంత్ కుమార్ బ్రౌన్ బెల్టులు తో పాటు సర్టిఫికెట్లు అందజేసినట్టు మన్నాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కరాటే కోచ్ లు ఎం. తిరుపతి, అర్జున్ సింగ్ ఠాగూర్, రాజశేఖర్, మొహమ్మద్ మోసీన్ ఉన్నారు.

## వేదాద్రి లక్ష్మీ నరసింహా స్వామి బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్సీ కూచుకుల దామోదర్ రెడ్డి కి ఆహ్వానపత్రికఅందజేత



**కల్వకుర్తి.జనవరి 24 మనవార్త ప్రతినిధి.**
తలకొండపల్లి మండలం వెల్జాల్ లో ఫిబ్రవరి 7, 8, 9, తేదీలలో జరిగే శ్రీ శ్రీ శ్రీ వేదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు మహబూబ్ నగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి కి బ్రహ్మోత్సవాలకూ రావాల్సిందిగా నాగర్ కర్నూల్.క్యాంపుకార్యాలయంలో ఆహ్వాన పత్రిక అందజేసిన ఆలయ ధర్మకర్త జి శ్రీనివాస్ మూర్తి ఈ కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి, నాయకులు, బి నర్సింహులు, ఏ శ్రీనివాస్ గౌడ్, ఎం.ఏ.అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ ను సన్మానించిన జక్కపల్లి ప్రసాద్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 24 ( మన వార్త ప్రతినిధి )**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ ను లక్ష్మీదేవిపల్లి మండల యూత్ కాంగ్రెస్ నాయకులు జక్కపల్లి ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి వారికి మిఠాయి తినిపించి అభినందనలు తెలిపారు. చీకటి కార్తీక్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ మరింతగా బలోపేతం అవుతుందని, రాబోయే రోజుల్లో జరగబోయే స్థానిక ఎన్నికల్లో యువత కీలకంగా పనిచేయాలని పేర్కొన్నారు.

### సంగారెడ్డి లో జరిగే సిపిఎం తెలంగాణ 4వ రాష్ట్ర మహాసభలు సందర్భంగా బెలూన్స్ ఎగరవేసిన

## సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు కాసాని



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 24 (మన వార్తా ప్రతినిధి)**
సుజాతనగర్ సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు ఈనెల 25 నుంచి 28 వరకు సంగారెడ్డిలో జరుగుతున్నాయని ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర నాయకులు కాసాని అయిలయ్య మహాసభల సందర్భంగా బెలూన్స్ ఎగరవేస్తూ ఈ దేశానికి ప్రత్యామయమయం కమ్యూనిస్టులే అని పేదవాడి కష్టాలు ఉన్నంతకాలం ఎర్రజెండా ఉంటుందని మతోన్మాదానికి వ్యతిరేకంగా నికరంగా పోరాడేది కమ్యూనిస్టులేనని సంగారెడ్డి లో జరుగుతున్న సిపిఎం రాష్ట్ర మహాసభలో వేదిక ఈ యొక్క మహాసభలు జయప్రదం కావాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వీర్ల రమేష్ కాత్రాల తిరుపతిరావు గండమల భాస్కర్ బచ్చలకూర శ్రీనివాస్ కొండె కృష్ణ నల్లగొపు పుల్లయ్య బాలు వెంకటేశ్వర్లు వీర్ల సత్యం ఉడుగుల శ్రీకాంత్ వీర్ల మల్లేష్ మద్దెల ప్రసాద్ సిరిసిరి మురళి రాసాల హనుమంతు గూని అప్పారావు.బాబా తదితరులు పాల్గొన్నారు.

# హసన్పర్తి మండల విద్యాధికారి రవీందర్ అకాల మృతి



**హస న్ పర్తి జనవరి 24(మనవార్త ప్రతినిధి):శుక్రవారం** ఈరోన హాసన్ పర్తి మండల విద్యాశాఖ అధికారి ఇసరి రవీందర్ అకాల మరణం చెందదు వీరికి భార్య ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు వారి కుటుంబాన్ని గౌరవ జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి వాసంతి మరియు జిల్లా సెక్టోరియల్ అధికారులు హనుమకొండ జిల్లాలోని వివిధ మండల విద్యాశాఖ అధికారులు మరియు హసన్ పర్తి మండల అన్ని ఉపాధ్యాయ సంఘాలు మరియు ప్రైవేటు స్కూల్ యజమాన్యాలు జిల్లాలోని వివిధ ఉపాధ్యాయ సంఘం నాయకులు మరియు హాసన్ పర్తి మండల పరిషత్ అధికారులు మండల, విద్యాశాఖ ఉద్యోగులు, పాత్రికేయులు వీరి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపరు.

# డ్రైవర్స్ డే వేడుకలు...



**-ముగిసిన జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 24 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదగిరిగుట్ట డిపో నందు డ్రైవర్స్ డే వేడుకలు , రోడ్డు భద్రతా మాసోత్సవాలు ముగింపు కార్యక్రమాలను శుక్రవారం రోజు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు యాదాద్రి భువనగిరి జిల్లా అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్లు హర్ష వర్ధన్ రెడ్డి , ప్రణీత్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. యాదగిరిగుట్ట డిపో నందు గత 26 సంవత్సరాలుగా ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా అత్యధిక కాలం ప్రమాద రహిత డ్రైవర్లు గా ఉన్నటువంటి సయ్యద్ రషీద్ , ఎస్ బి.రెడ్డి , ఏ.రమేష్ లను శాలువాలతో , బోకే లతో సన్మానించారు. వారి సేవలను ఆదర్శంగా తీసుకుని ప్రతి డ్రైవర్ ప్రమాదాలు జరుగకుండా చూడాలని కోరారు. వివిధ కాలాల్లో డ్రైవర్లు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఈ సమావేశంలో యాదగిరిగుట్ట డిపో మేనేజర్ శ్రీనివాస్ , అసిస్టెంట్ ఇంజనీర్ హనుమా నాయక్ , ముత్యాలు , మనోజ్ కుమార్ , జాకబ్ మరియు డిపో ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం...



**-ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి....**

**-జిల్లా విద్యాశాఖ అధికారి కె. సత్యనారాయణ...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 24 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పౌష్టికాహారం , నిష్ణాతులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్య అందిస్తున్నారని , ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తల్లి దండ్రుల తోపాటు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి కే. సత్యనారాయణ కోరారు. శుక్రవారం రోజు భువనగిరిలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల నెంబర్ 2 లో జరిగిన "జాతీయ బాలికా దినోత్సవం" సందర్భంగా విద్యార్థులకు దాతలు , ఉపాధ్యాయులు సమకూర్చిన స్కూల్ బ్యాగ్ , వైట్ డ్రెస్ , టై , బెల్ట్ మరియు షూలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోని , ఉత్తమ పౌరులుగా ఎదగాలని కోరారు. సమాజంలోని "చెడును వినం , చెడును చూడం, మరియు చెడును మాట్లాడం అని మంచిగా చదువుకుంటామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మండల విద్యాధికారి పి. నాగవర్ధన్ రెడ్డి , కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ మేడి భాస్కర్ , అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ చిన్నగారి స్వప్న , పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ , ఉపాధ్యాయులు శోభారాణి , రామకృష్ణారెడ్డి , భాను , మురళి , సామాజిక కార్యకర్తలు అంజయ్య , వినోద్ , కొడారి వెంకటేష్ , బాలేశ్వర్ , నాయకులు వడిచెర్ల కృష్ణ యాదవ్ , విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# వడపర్తి గ్రామంలో ప్రజా పాలన గ్రామ సభ...



**-హాజరైన తాజా మాజీ సర్పంచ్ మండల పార్టీ అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి అధికారులు**

**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 24 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా వడపర్తి గ్రామ పంచాయితీ కార్యాలయంలో శుక్రవారం రోజు ప్రజా పాలన గ్రామ సభను నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమం ఎలాంటి ఆటంకాలు లేకుండా సజావుగా కోనసాగింది. కార్యక్రమంలో రైతు భరోసా , ఇందిరమ్మ ఇండ్లు , ఇందిరమ్మ ఆత్మీయ భరోసా , నూతన రేషన్ కార్డులు , వాటిలో చేర్పులు మార్పుల గురించి చర్చించడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా పరిషత్ సీఈవో శోభ రాణి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందుతాయని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని గ్రామస్తులకు ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు ,ఎంపీడీవో సిహెచ్. శ్రీనివాస్ , వడపర్తి స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ రావు , వ్యవసాయ శాఖ , రెవెన్యూ శాఖ అధికారులు , ఏపీఓ మరియు మాజీ ప్రజా ప్రతినిదులు గ్రామ పెద్దలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బిసి సంక్షేమ రెసిడెన్సియల్ పాఠశాలలో జాతీయ బాలిక దినోత్సవం...




**-జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి. మాధవిలత ఆద్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 24 / మన వార్త జిల్లా ప్రతినిధి**

జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం రోజు బీబీనగర్ లోని మహాత్మా జ్యోతి బాపూలె బి.సి సంక్షేమ రెసిడెన్సియల్ పాఠశాలలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి. మాధవిలత న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించి బాల్య వివాహల నిషేధం , బాల కార్మిక నిర్మూలన , విద్యా హక్కు చట్టం , అక్రమ రవాణ , న్యాయ సహాయం , పిల్లలకు ఏర్పాటు చేసిన జాతీయ న్యాయ సేవల పథకం అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ జి. శంకర్ , పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాదవి , అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ రాజశేఖర్ , ప్రకాష్ రెడ్డి , సాయి శ్రీనివాస్ , ఉపాధ్యాయులు , విద్యార్థినిలు , పి.ఎల్.వి రాంబాయి పాల్గొన్నారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా ముస్లీమ్ మైనారిటీ కార్యాలయం



**-ప్రారంభోస్సవ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర అటవీశాఖ డౌలప్మెంట్ చైర్మన్ పోదేం విరయ్యా కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనారిటీ కార్యాలయన్ని ప్రారంభించారు..**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 24 ( మన వార్త ప్రతినిధి)**

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మహిమూద్ ఖాన్,వైస్ ప్రెసిడెంట్ కరీమ్ పాషా,రాష్ట్ర నాయకులు నయీమ్ ఖురేషి ఓ బి సి అధ్యక్షులు అల్లాడి నరసింహారావు, నియోజకవర్గ అధ్యక్షులు గౌస్ మొయినుద్దీన్, రాష్ట్ర సెక్రెటరీ సోషల్ మీడియా రామలక్ష్మన్,టౌన్ ప్రెసిడెంట్ జానీ పాషా, టౌన్ యూత్ ప్రెసిడెంట్ షేక్ నయీమ్, ఏ ఎస్ జె ప్రెసిడెంట్స్ షేక్ అబ్దుల్ కరీమ్ , ఏ డబ్ల్యూ ఎస్ ప్రెసిడెంట్ అమీర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు దేవి ప్రసన్న, కంచర్ల చంద్రశేఖర్,నాగాసీతారాములు,జిల్లా కార్యదర్శి పసుపులేటి వీరబాబు, సిద్దిరాల రవి, సేవాదళ్ అధ్యక్షులు టి నరేష్,
మరియు తదితరులు పాల్గొన్నారు.

# విభిన్న రంగాల్లో బాలికలదే ప్రథమ స్థానం




**-వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి...**

**హనుమకొండ జిల్లా జనవరి 24(మనవార్త ప్రతినిధి):** విభిన్న రంగాల్లో బాలికలు రాణిస్తూ ప్రథమ స్థానంలో నిలుస్తున్నారని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం హనుమకొండ లోని అంబేద్కర్ భవన్ లో జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని హనుమకొండ జిల్లా మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయో వృద్ధుల శాఖ ఆధ్వర్యంలో బేటీ బచావో-భేటీ పడావో దశాబ్ధి(2015-2025) ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ బాలికల్లోని సృజనాత్మకతను వెలికి తీసే విధంగా చాలా మంచి కార్యక్రమాన్ని నిర్వహించారని అన్నారు. రాణి రుద్రమదేవి పాలించిన జిల్లా ఇది అని పేర్కొన్నారు. జిల్లాలో ఎంతోమంది మహిళా అధికారులు, ప్రజా ప్రతినిధులు ఉన్నారని తెలిపారు. బాలికలందరికీ జాతీయ బాలిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. డిఈవో డి. వాసంతి మాట్లాడుతూ బాలికలు మానసిక దృఢత్వాన్ని కలిగి ఉండాలన్నారు. అన్ని రంగాల్లో బాలికలు, మహిళలు రాణిస్తున్నారని పేర్కొన్నారు. చదువులోనూ బాలికలు ప్రతిభను చాటాలన్నారు. మానసిక దృఢత్వంతో పాటు శారీరకంగానూ ఫిట్ గా ఉండాలన్నారు. డిఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ విభిన్న రంగాల్లో మహిళలు రాణిస్తున్నారని పేర్కొన్నారు. వైద్య పరంగా జిల్లాలో మహిళలకు వివిధ వైద్య సదుపాయాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. 57వ డివిజన్ కార్పొరేటర్ నల్ల స్వరూప రాణి మాట్లాడుతూ మహిళలు మరింత రాణించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వివిధ పాఠశాలలు, స్వచ్ఛంద సంస్థల విద్యార్థినులు అద్భుతంగా సాంస్కృతిక ప్రదర్శనలిచ్చారు.పాటలు పాడడంతో పాటు వివిధ గీతాలకు నృత్య ప్రదర్శనలు చేసి అలరించారు. విద్యార్థినుల ఆటాపాటలు సభికులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. విద్యా, సాంస్కృతిక, క్రీడా విభాగాలలో విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలకు అతిథుల చేతుల మీదుగా శాలువాలు, ప్రశంసా పత్రాలతో ఘనంగా సన్మానించారు.అనంతరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో బాలికల సంరక్షణ చట్టం నియమాలు, లింగ నిర్ధరణ చేస్తే చట్ట ప్రకారం తీసుకునే చర్యల గురించి తెలిపే పోస్టర్స్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ రాష్ట్ర ఈసీ మెంబర్ ఇ.వి. శ్రీనివాస్ రావు, మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆర్జెడీ ఝాన్సీ లక్ష్మీబాయి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ సుధాకర్, రాజేంద్రప్రసాద్, జిల్లా బాలల పరిరక్షణ అధికారి సౌరం ప్రవీణ్ కుమార్, మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది, జిల్లాలోని వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లు, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినులు పాల్గొన్నారు.

# సింగిల్ ఫీడర్ తో సమస్యలు ఎదుర్కొంటున్న రైతులు



**-కరెంట్ రావడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్న రైతులు..**

**హసన్ పర్తి జనవరి 24(మనవార్త ప్రతినిధి):**హాసన్ పర్తి మండలం పెంబర్తి గ్రామ పరిధిలో గత నెల రోజులుగా లో వోల్టేజ్ సమస్యతో స్థానిక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.తమ పంట పొలాలకు నీరు అందక ప్రతీ పది నిముషాలకు కోసారి స్టార్టర్ లు పడిపోవడం తో వ్యవసాయ మోటార్ లు కాలిపోతున్నాయని,వేలకు వేలు ఖర్చు పెట్టి తిరిగి తమ మోటార్ లు రిపేర్ చేసుకున్నా తిరిగి అదే సమస్య రావడంతో స్థానిక రైతులు తలలు పట్టు కుంటున్నారు.తమ పంట పొలాలకు చాలి చాలని నీటి సరఫరా తో పంట నష్టము వస్తుందని దీనికి నష్ట పరిహారం ఇవ్వాలని కోరుతున్నారు.విద్యుత్ అధికారులకు ఎన్నో పలు మార్లు విజ్ఞప్తి చేసిన పట్టించుకోకపోవడం తో రైతులు తమ గోడు ను అర్థం చేసుకోవాకోవట్లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.దయచేసి ఈ సమస్య పై దృష్టి సారించాలని మరియు విద్యుత్ అధికారుల అలసత్వం వల్ల నష్టము ఎదుర్కొంటున్న రైతులకు తగిన నష్ట పరిహారం ఇవ్వాలని కోరుతున్నారు.దీనిపై ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు కూడా జోక్యం చేసుకోవాలని రైతులు కోరుకుంటున్నారు.


# కొత్తగూడెం మున్సిపాలిటీ 11వ వార్డులో ఇందిరమ్మ వార్డు సభ విజయవంతం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 24 (మన వార్తా ప్రతినిధి)**

కొత్తగూడెం మున్సిపాలిటీ 11వ వార్డు చిట్టి రామవరం లో జరిగిన వార్డు సభ విజయవంతంగా ముగిసింది.ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ భూక్య శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ విడతల వారీగా ఇందిరమ్మ ఇండ్లు ఇంటి స్థలాలు, అర్హులైన ప్రతి ఒక్కరికి తెల రేషన్ కార్డులతో పాటు సన్నబియ్యం, త్వరలో ఉగాది తర్వాత అర్హులైన వితంతు వృద్ధాప్య వికలాంగ పెన్షన్లు , ప్రజలకు ఇచ్చిన హామీలను ఒకదాని వెంట ఒకటి అమలు చేయటం జరుగుతుందని చెప్పారు. పేదల సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి కోసం అను నిత్యం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు మల్లు బట్టి విక్రమ మార్క , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు స్థానిక శాసనసభ్యుల కూనంనేని సాంబశివరావు, అధికారులను అభినందించారు.11వ వార్డులో 550 మందికి ఇందిరమ్మ ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇల్లు 339o57=396 మందికి 35 మంది కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డులు, మరో 84 మంది కుటుంబ సభ్యులనురేషన్ కార్డుల్లో పేర్లు యాడింగ్ చేసి అర్హుల లిస్టులను గ్రామసభలో చదివి వినిపించి అర్హుల జాబితాను గ్రామసభ వద్ద గోడకు వార్డు ప్రజలకుసమాచారం నిమిత్తం అతికించడం జరిగింది.ఇంకా ఇందిరమ్మ ఇంటి స్థలాలు ఇండ్ల కోసం 105 దరఖాస్తులు మరియు రేషన్ కార్డుల కోసం 94 దరఖాస్తులను అధికారులు ప్రజల వద్ద నుండి స్వీకరించడం జరిగింది.ఈ వార్డు సభలో ఇందిరమ్మ కమిటీ చైర్మన్ వార్డు కౌన్సిలర్ భూక్య శ్రీనివాస్ , మరియు స్పెషల్ ఆఫీసర్ అర్జున్ వార్డు ప్రత్యేక అధికారి రెవెన్యూ ఆర్ఐ సూర్యనారాయణ, వార్డు ఆఫీసర్ చాంద్ మీరా , ఇందిరమ్మ కమిటీ సభ్యులు సురిమినేని జనార్ధన్, కల్లూరి సమ్మయ్య బానోతు రాంప్రసాద్, మూడు లక్ష్మి,సిహెచ్, కావేరి టు టౌన్ ఎస్ఐ సాహిని , అగ్రికల్చర కిరణ్మయి అనుష మరియు వార్డ్ ఆర్పి జానకి, అంగన్వాడి టీచర్లు శ్రీదేవి, తులసి బాయ్, రజిత, మున్సిపల్ రెవిన్యూ అధికారులు సిబ్బంది వార్డు పెద్దలు, వార్డు ప్రజలు, మహిళా సోదరీమణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజా పాలన కాదు ప్రజా నిర్బంధ పాలన



**హనుమకొండ జిల్లా జనవరి 24(మనవార్త ప్రతినిధి):**హసన్ పర్తి మండలం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఒకటోవా డివిజన్ పరిధిలోని ముచ్చర్ల గ్రామంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో చల్ల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గొప్పగా చెప్పుకునే ప్రజా పాలన పట్ల ప్రజలు ఎక్కడ చూసిన ఆగ్రహం గా ఉన్నారని ఇది ప్రజా పాలన కాదు ప్రజా నిర్బంధ పాలన చేస్తున్నదని జిల్లా బి ఆర్ ఎస్ నేత వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు.ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తు పాలన చేయడం సరి కాదని ఇంత కు ముందే ప్రజా పాలన లో అందరు అన్ని పథకాలకు దరఖాస్తు చేశారని మళ్ళీ ఇప్పుడు గ్రామ, వార్డు, సభల పేరిట రాజకీయాలు చేయడం రాన్నున స్తానిక సంస్థ ల ఎన్నికల కోసమే నని ప్రజలకు అర్థమవుతన్నదని అన్నారు. అర్హులైన పేదలందరికీ పథకాలు అందెల చూసే బాధ్యత అధికారుల పై ప్రభుత్వం మీద వున్నదని దరఖాస్తుల పేరు తొ డైవర్షన్ రాజకీయాలు మానుకొని ప్రజా పాలన పై దృష్టి సారించాలని అన్నారు గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయం లో కేసీఆర్ నాయకత్వం లో సబ్బండ వర్గాలకు న్యాయం జరిగిందని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం లో ప్రజలకు జరిగింది ఏమి లేదని అన్నారు.ప్రజా పాలన తీరు పై ప్రజలకు నమ్మకం లేకనే గ్రామ, వార్డు,సభల్లో ప్రజలు అధికారులను, నాయకులను, నిలదిస్తున్నారని అన్నారు.పోలీస్ నిర్బంధం లో ప్రజా పాలన సాగుతున్నదని ప్రశిస్తున్న ప్రజలను పోలీసుల తో ప్రభుత్వం అడ్డు కోవడం మంచి పద్దతి కాదని ప్రజల వినతుల ను గౌరవించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు.ప్రజా శ్రేయస్సు కోసం పోరాడుతున్న బి ఆర్ ఎస్ పార్టి నాయకుల పై కేసులు పెట్టడం మానుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఇచ్చిన అరు గ్యారంటీలు అమలు చేయలేక ప్రజలను తప్పు దోవ పట్టించడానికి ఈ ప్రజా పాలన పేరుతొ సభలు నిర్వహిస్తున్నారని అన్నారు ఇప్పటి కైన ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలని చల్లా వెంకటేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు.

# రేప్ కేసు లో నిందితుడు అరెస్టు..

**ఇల్లంతకుంట జనవరి: 24 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**ఇల్లంతకుంట మండలంలోని అనంతగిరి గ్రామానికి చెందిన వెదిరే పరుశురాం అనే నిందితున్ని రేప్ కేసులో అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు రూరల్ సీఐ మొగిలి అన్నారు.వివరాల ప్రకారం కరీంనగర్ కి చెందిన బాధితురాలికి అతనితో పరిచయం ఏర్పడింది.పరశురాం కరీంనగర్ జైలులో జీవిత ఖైదు శిక్ష అనుభవిస్తున్న అతను గత నెల 24 న పెరోల్ పై పరుశురాం బయటకు వచ్చి,కరీంనగర్ లో ఉంటున్న బాధితురాలు వద్దకు ఈ నెల 20వ తేదీ రోజున పల్సర్ బైక్ పై వెళ్లి అతనితో శారీరకంగా కలవాలని బెదిరించినాడు.ఆమె నిరాకరించగా అప్పటికే అతని ఫోన్లో ఎడిటింగ్ చేసి ఉన్నా బాధితురాలు ఫోటోలను ఆమెకు చూపించి,రాకపోతే ఇట్టి ఫోటోలను మీ కుటుంబ సభ్యులకు,అందరికీ చూపెడతానని బెదిరించి అదే రోజు సాయంత్రం అతని బైక్ పై బాధితురాలని ఎక్కించుకొని అనంతగిరి గ్రామంలోని అతని ఇంటికి తీసుకెళ్లి గత మూడు రోజుల నుంచి బాధితురాలికి ఇష్టం లేకున్నా,చిత్రహింసలు పెట్టి బలవంతంగా శారీరకంగా కలిసి ఆమెను లైంగికంగా అనుభవించినాడు.మరల మరుసటి రోజున సాయంత్రం అతనితో శారీరకంగా కలవాలని బాధితురాలని వేధించగా ఆమె ఒప్పుకోకపోవడంతో,ఆమెను కొట్టి,బలవంతం చేయగా ఆమె గట్టిగా అర్చేసరికి అతడు ఆమెను బైక్ పై ఎక్కించుకొని అనంతగిరి నుంచి పెద్ద లింగాపూర్ గ్రామం వైపు వెళ్తుండగా పెద్ద లింగాపూర్ పెట్రోల్ బంక్ వద్దకు చేరుకునేసరికి ఇద్దరు వ్యక్తులు కనిపించగా బాధితురాలు గట్టిగా అరువగా అతడు బైక్ ను ఆపి ఆమెను దింపి పారిపోగా బాధితురాలు ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ కి వచ్చి దరఖాస్తు ఇవ్వగా పరుశరాంపై కేసు నమోదు చెయ్యడం జరిగింది.నిందితుడిని శుక్రవారం రోజున ఉదయం అనంతగిరి శివారులో పట్టుకొని అతని వద్ద నుండి ఒక పల్సర్ బైక్ రెండు మొబైల్స్ స్వాధీనపరచుకొని నిందితుడిని రిమాండ్ కు పంపించడం జరిగిందని.సిరిసిల్ల రూరల్ సిఐ మొగిలి తెలిపారు.పరశురాం అనే నిందితుడు పై గతంలో మర్డర్ కేస్ అవ్వగా అతడు ప్రస్తుతం జీవిత ఖైదీగా అనుభవిస్తున్నాడని అన్నారు.ఈ సందర్భంగా రూరల్ సీఐ మొగిలి ఇల్లంతకుంట ఎస్సై శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ మహిళలపై లైంగిక దాడులు ఫోటోలు మార్ఫిడితో బెదిరివ్వడం చేసినట్లయితే కఠినమైన శిక్ష తీసుకుంటామని తెలిపారు.అలాగే ఎవరైనా ఇబ్బంది పెట్టినట్లయితే 100 నెంబర్ కి కానీ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని తెలియజేశారు.

## సర్వాయి పాపన్న చరిత్రపై ఆకట్టుకున్న మాజీ జెడ్పీటిసి ప్రసంగం



**శంకరపట్నం:జనవరి24(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

గీత కార్మికుల ఆరాధ్యుడిగా భావిస్తున్న సర్దార్ సర్వాయి పాపన్న చరిత్రపై శంకరపట్నం మండల మాజీ జెడ్పిటిసి టీపీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ ప్రసంగం ఆహుతులను ఆకట్టుకుంది.కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం సర్వాయిపేట గ్రామంలోని సర్వాయి కోట వద్ద అభివృద్ధి కోసం రూ. 4.70 లక్షల నిధులను రాష్ట్ర బిసి,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంజూరు చేయించారు.ఈ సందర్భంగా కోట అభివృద్ధి కోసం శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సభాధ్యక్షత వహించిన శంకరపట్నం మండల మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్ సర్దార్ సర్వాయి పాపన్న చరిత్ర గురించి కులంకషంగా వివరించారు. బడుగు బలహీన వర్గాల కోసం చేసిన ఉద్యమాలను ఆయన చరిత్రను విపులంగా వివరించారు. సభకు హాజరైన రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జిల్లా కలెక్టర్ పమేల సత్పతి తో పాటు వేదిక వద్దనున్న వేలాదిమంది సబికులు హర్షాద్వారాలు చేశారు.

## జిల్లా కేంద్రానికి తరలిన మాదిగ దండోరా...



**ఇల్లంతకుంట జనవరి: 24 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మంద రాజు మాదిగ ఆధ్వర్యంలో అన్ని గ్రామాల మాదిగ జాతి మరియు మాదిగ ఉప కులాల వారు మండల కేంద్రంలోని రైతు వేదిక నుండి ర్యాలీగా బస్టాండ్ ఆవరణలో డప్పుల ప్రదర్శన చేసి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి అనంతరం జిల్లా కేంద్రానికి మహాజననేత మాన్యులు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ గారు జిల్లా కేంద్రానికి వస్తున్న సందర్భంగా జిల్లా మండలం నుండి అత్యధికంగా తరలివెళ్లారు.ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇటీవల తీర్పునిచ్చింది దాని నేపథ్యంలో వచ్చే ఫిబ్రవరి నెల 7వ తేదీన రాష్ట్ర నడి బొడ్డున తల పెట్టిన లక్ష డప్పులు వెయ్యి గొంతుకలు అనే నినాదంతో మంద కృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపుతో సబ్బండ వర్గాల వారు మూకుమ్మడిగా మద్దతును తెలియజేస్తూ పలుపంచుకుంటున్నారు.ఈ సన్నహాక కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రానికి ఆయనకు మద్దతుగా మండలంలోని అన్ని గ్రామాల మాదిగ సోదరులు వచ్చి ర్యాలీగా తరలించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వనమా రాఘవ



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 24 ( మనవార్త ప్రతినిధి)**

జన్మదినం జరుపుకుంటున్న బిఆర్ఎస్ పార్టీ రాజ్యసభ సభ్యులు శ్రీ వద్దిరాజు రవిచంద్ర ఖమ్మంలోని స్వగృహానికి వెళ్లి గజమాలతో సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవ. వెంట బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కిలారి నాగేశ్వరరావు గారు, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, పాల్వంచ సొసైటీ వైస్ చైర్మన్ కాంపల్లి కనకేష్, మాజీ ఎంపీపీలు బాదావత్ శాంతి, బుక్య సోనా, కౌన్సిలర్ రుక్మిందర్ బండారి, మాజీ ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, మండల పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కనగాల బాలకృష్ణ, చందు నాయక్, రవిచంద్ర, ఆర్కె శ్రీరాములు, పూసల విశ్వనాథం, ఆరిఫ్ ఖాన్, నవతన, బొమ్మిడి రమాకాంత్, హైమత్, బంధుగుల శ్రీధర్, మంజుల, వినోద్, మజీద్, గౌస్, కొయ్యాడ శీను, సురేందర్, రామారావు, బాచి, పూల రవీందర్ మరియు బిఆర్ఎస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేర్లు లేని వారి అర్జీలు స్వీకరిస్తాం....



**-నిరంతరంగా నమోదు కార్యక్రమం...**

**-పత్తికుంటపల్లె గ్రామసభలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి వెల్లడి..**

**ఇల్లంతకుంట జనవరి: 24 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**

ఇల్లంతకుంట: సంక్షేమ పథకాలకు సంబంధించి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉందని,ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతూ ఉంటుందని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు.శుక్రవారం ఇల్లంతకుంట మండలం పత్తికుంటపల్లి గ్రామంలోని నిర్వహించిన గ్రామసభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామసభల్లో వెల్లడిస్తున్న జాబితాల్లో పేర్ల లేవని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,పేర్లు లేని వారి అర్జీలు స్వీకరిస్తామని చెప్పారు.మండలాలు,మున్సిపాలిటీలు,ప్రజాపాలన సేవా కేంద్రాల్లో ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు.ప్రజా పాలన సభలో సమర్పించిన దరఖాస్తుల్లో తప్పులు దొర్లడం వల్లనే కొందరి పేర్లు ఆయా పథకాల కింద నమోదు కాలేదని ఎమ్మెల్యే చెప్పారు.సమగ్రమంగా దరఖాస్తులు పూర్తి చేయకపోవడం,అవసరమైన సమాచారాన్ని అందించకపోవడం, ఆధార్ నెంబర్ సరిగావేయకపోవడం వంటి తదితర కారణాల వల్లనే వారి పేర్లు జాబితాల్లో నమోదు కాలేదని ఎమ్మెల్యే కవ్వంపల్లి వివరించారు.పేర్లు రాలేని వారు ఏ మాత్రం ఆందోళన చెందవద్దని,మళ్లీ అర్జీలు సమర్పించుకోవడం ద్వారా పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు.అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని ఆయన స్పష్టం చేశారు.ప్రతిపక్ష పార్టీల నాయకులు చేసే తప్పుడు ప్రచారాలను పట్టించుకోవద్దని ఎమ్మెల్యే కోరారు.సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కింద మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెక్కులు పంపిణీ చేశారు.ఈ గ్రామసభలో ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బి.రాఘవరెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఐరెడ్డి చైతన్య మహేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిసె అయిలయ్య,అంతగిరి వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తిమున్సిపాలిటీ22వ వార్డులో ఇందిరమ్మ వార్డు సభ విజయవంతం



**జనవరి 24 మన వార్తా ప్రతినిధి.**

ముఖ్య అతిథులుగా అడిషనల్ కలెక్టర్ కల్వకుర్తి కమిషనర్. చైర్మన్.కల్వకుర్తి మున్సిపాలిటీ 22వ వార్డు కౌన్సిలర్ బోజిరెడ్డి ఆధ్వర్యంలో వార్డుసభవిజయవంతంగాముగిసింది ముఖ్య అతిథులుగా అడిషనల్ కలెక్టర్. కల్వకుర్తి కమిషనర్ కల్వకుర్తి చైర్మన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ విడతల వారీగా ఇందిరమ్మ ఇండ్లు ఇంటి స్థలాలు, అర్హులైన ప్రతి ఒక్కరికి తెల రేషన్ కార్డులు.22వ వార్డులో ఇందిరమ్మ ఇంటి స్థలాలు తెల్ల రేషన్ కార్డులు, కుటుంబ సభ్యులనురేషన్ కార్డుల్లో పేర్లు యాడింగ్ చేసి అర్హుల లిస్టులను సభలో చదివి వినిపించడం జరిగింది.ఇంకా ఇందిరమ్మ ఇంటి స్థలాలు ఇండ్ల కోసం దరఖాస్తులు మరియు రేషన్ కార్డుల కోసం దరఖాస్తులను అధికారులు ప్రజల వద్ద నుండి స్వీకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారులు.ఇందిరమ్మ కమిటీ సభ్యులు వార్డు పెద్దలు, వార్డు ప్రజలు,మహిళాసోదరీమణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జిల్లాలో క్రీడాభివృద్ధికి చర్యలు....



**-జిల్లా కలెక్టర్ ప్రావీణ్య...**

**హనుమకొండ జిల్లా జనవరి 24(మనవార్త ప్రతినిధి):**జిల్లాలో క్రీడాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. శుక్రవారం హనుమకొండ కలెక్టరేట్లో క్రీడల అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు.హనుమకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కుడా చైర్మన్ వెంకట్రామిరెడ్డి, వరంగల్ మున్సిపల్ మేయర్ గుండు సుధారాణి, హనుమకొండ డివైఎస్ఓ గుగులోత్ అశోక్ కుమార్, వివిధ క్రీడా సంఘాల నాయకులతో క్రీడాబివృద్ధిపై కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేఎన్ఎస్ లోని బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియం, జిమ్నాస్టిక్ హాల్, స్విమ్మింగ్ పూల్ రిపేరింగ్ పనులు, మౌలికవస్తులపై చర్చించారు.అలాగే కొత్తగా నిర్మిస్తున్న రెజ్లింగ్ హాల్, కబడ్డీ హాల్ పనులపై సమీక్షించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో జేఎన్ఎస్ లో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని చర్చించారు.అలాగే మున్సిపల్, కుడా ఆధ్వర్యంలో జరుగుతున్న పనులపై సమీక్షించారు. క్రీడా అవసరాలు కావాల్సిన ఫండ్స్ తీసుకురావడానికి కావలసిన ఏర్పాట్లపై చర్చించారు. ఈ కార్యక్రమంలో అథ్లెటిక్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వరదరాజేశ్వరరావు, సారంగపాణి, బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి డాక్టర్ రమేష్ రెడ్డి, కుడా అధికారులు, ఇంజనీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భైరాపూర్ సైదులు దేవుని(దర్గా) గంధోత్సవం



**కల్వకుర్తి.జనవరి 24 మనవార్త ప్రతినిధి.**

వెల్దండ మండలం భైరాపూర్ గ్రామంలో జరుగుతున్న సైదులు దేవుడు(దర్గా) గందోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి దర్గా వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్.రెడ్డిమాట్లాడుతూమతసామరస్యానికి ప్రతీకగా నిలిచే సైదులు దేవుని(దర్గా) గందోత్సవంలో పాల్గొనడం ఆనందంగా ఉందని మున్ముందు ఇలాంటి ఉత్సవాలు ఇంకా గణంగా జరుపుకోవాలని కోరుకుంటున్నానని తెలియజేశారు.ఈ సంధర్బంగా గందోత్సవంలో పాల్గొన్న భక్తులు,గ్రామస్తులు మాట్లాడుతూసుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సైదులు దేవుని దర్గా వద్దకు వచ్చే భక్తుల సౌకర్యార్థం ఐక్యత ఫౌండేషన్ ద్వారా 2.50.లక్షల రూపాయలతో రేకుల షెడ్ నిర్మాణం చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలుతెలియజేస్తూఎల్లపుడు ఆ దేవుని ఆశీర్వాదాలు ఉండాలని కోరుకున్నారుఈ కార్యక్రమంలోఐక్యత ఫౌండేషన్ సభ్యులతో పాటుగ్రామస్తులు,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ సర్పంచ్



**మాజీ సర్పంచ్ అరుకుటి విజయలక్ష్మి-మల్లేశం..**

**ఇల్లంతకుంట జనవరి: 24 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**

ఇల్లంతకుంట మండలం గాలిపల్లి గ్రామానికి చెందిన దండి చంద్రయ్య అనే వారి కుమారుడు అభిషేక్ ప్రమాదవశాత్తు తో మరణించగా గ్రామ మాజీ సర్పంచ్ అరుకుటి విజయలక్ష్మి-మల్లేశం శుక్రవారం రోజున వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇచ్చి అన్ని వేళలో అందుబాటులో ఉంటామని తెలియజేస్తూ.5000వేల,రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభల పేరుతో మరో డ్రామా..



**జమ్మికుంట, జనవరి 24( మన వార్త ప్రతినిధి):**
కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేంత వరకు ప్రజల పక్షాన నిలబడి పోరాడుతా అని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అన్నారు.జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు నివాసం వద్ద ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు.నేను హుజూరాబాద్ నియోజక వర్గం లో నీ మూడు మండలాల్లో గ్రామ సభలో పాల్గొన్నానని చెప్పారు. గ్రామ సభల పేరుతో ప్రజలను కాంగ్రెస్ పార్టీ అబద్ధాలు చెబుతుందాన్నారు.వంద రోజుల్లో ఆరు గ్యారెంటీ లు పూర్తి చేస్తాం అని చెప్పింది కాంగ్రెస్ ప్రభుత్వం.అధికారంలోకి ప్రభుత్వం వచ్చి సంవత్సరం అయిన రైతు భరోసా ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు.గ్రామ సభల ద్వారా ప్రజలకు అబద్ధాలు చెబుతున్నారు.నియోజకవర్గానికి 3500 ఇల్లు గ్రామానికి 20 ఇల్లు వస్తే వందల మంది అర్హుల జాబితా ఎందుకు ప్రకటిస్తున్నారు.ఆత్మీయ భరోసా పేరుతో భూమి లేని వారికి పన్నెండు వెలు ఎందుకు ఇవ్వడం లేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు పూర్తిగా అమలు చెయ్యాలని కోరారు.ప్రజల పక్షాన నిలబడి అడుగుతుంటే దాడులు చేస్తున్నారు. కేసులు పెడుత అంటున్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికార పక్షమో ప్రతిపక్షమో వాళ్ళకే అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు.కొన్ని టి వి చానెళ్లలో వస్తున్నట్టు నా మిద ఎవరు టమాటలతో దాడి చేయలేదు. అధికారుల మీద దాడి చేశారు.అధికారుల మీద టమాటలతో దాడి చేసే బదులు పెద ప్రజలకు పంచండి అని అన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తం గా ఏ ఒక్క గ్రామ సభ ప్రశాంతంగా జరుగలేదు.ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ లో చేరిన బి అర్ ఎస్ నేతలు నా మో చేతి నీళ్లు తాగి లక్షలు సంపాదించినొల్లె అని చెప్పారు. బీ ఆర్ ఎస్ పార్టీలో వల్లే,కాంగ్రెస్ పార్టీలో వాళ్ళే కనబడుతున్నారు.నిజమైన కాంగ్రెస్ వాళ్ళకు అవకాశం ఇవ్వండి సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ పొనగంటి సంపత్, వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి,మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు,కౌన్సిలర్లు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పాలకవర్గ ఆత్మీయ వీడ్కోలు అభినందన సభ




**జమ్మికుంట, జనవరి 24( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికైన మున్సిపల్ పాలకవర్గ పదవీకాలం ముగుస్తున్నందున వారికి మున్సిపల్ చైర్మెన్ తక్కల్లపల్లి రాజేశ్వర్ రావు, కమిషనర్ మొహమ్మద్ అయాజ్ ల అధ్యక్షతన పాలకవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు.శుక్రవారం జమ్మికుంట మున్సిపాలిటీ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా పాలకవర్గ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఇందులో ప్రవేశపెట్టిన డంపింగ్ యార్డ్, ప్రహరీ గోడ నిర్మాణానికి 5లక్షలు, పోస్ట్ ఆఫీస్ పక్కనగల వాటర్ ట్యాంక్ ప్రహరీ గోడ, గేట్ కు 2లక్షలు, 2025-26 వార్షిక సంవత్సర ఉద్యోగుల జీతభత్యాలను రెన్వియల్ వంటి 12 అంశాలను పాలకవర్గ సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తక్లపల్లి రాజేశ్వర్ రావ, కమిషనర్ మహమ్మద్ అయాజ్ లు మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధికి ఎంతగానో పాలకవర్గ సభ్యులు కృషి చేశారని, పది సంవత్సరాల్లో అభివృద్ధి కానీ మున్సిపాలిటీని ఈ పాలకవర్గ హయంలో అభివృద్ధి జరిగిందని తెలిపారు. ఈ పాలకవర్గ అభివృద్ధిలో ఇప్పటికీ ఎప్పటికీ తోడు ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం మున్సిపల్ ఛైర్మెన్. రాజేశ్వర్ రావు, వైస్ చైర్మన్ దేశిని స్వప్న, పాలకవర్గ సభ్యులను శాలువాలతో, మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## దొంగతనం కేసులో ఒక సంవత్సరం ఐదు నెలల జైలు శిక్ష...

**-ఎస్సై శ్రీకాంత్ గౌడ్...**

**ఇల్లంతకుంట జనవరి: 24 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**
ఇల్లంతకుంట మండలం రహీంఖాన్ పేట గ్రామంలోని రేణుక ఎల్లమ్మ గుడిలో గల హుండి పగలగొట్టి అందులో డబ్బులు దొంగతనం జరిగాయని గత రెండు సంవత్సరాల క్రింద రేణుక ఎల్లమ్మ గుడి చైర్మన్ గడ్డమీది రవీందర్ ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్సై ప్రేమానందం దర్యాప్తు చేసి దొంగతనం చేసిన తంగళ్ళపల్లి గ్రామానికి చెందిన సూర దేవేందర్ (21) అనే నిందితున్ని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.అనంతరం ఎస్సై సుధాకర్ కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయగా ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ విక్రాంత్ వాదించగా కోర్టు సి.ఎం.ఎస్. ఎస్సై రవీందర్ నాయుడు,కోర్టు కానిస్టేబుల్ తిరుపతి సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టగా కేసు పూర్వపరాలు పరిశీలించిన న్యాయమూర్తి దొంగతనం కేసులో ఒక సంవత్సరం ఐదు నెలలు జైలు శిక్ష విధిస్తూ సిరిసిల్ల రెండవ ప్రథమ శ్రేణి న్యాయమూర్తి గడ్డం మేఘన మంగళవారం తీర్పు వెల్లడించినట్లు ఎస్సై శ్రీకాంత్ గౌడ్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

# పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు అయినా ఇచ్చారా...




**-అర్హులకు రేషన్ కార్డులు అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం శోచనీయం...**
**-అభివృద్ధిని అడ్డుకుంటున్న ప్రతిపక్షాల ప్రచారాన్ని ప్రజలు నమ్మరు....**
**-టీపీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి...**

**గజ్వేల్ జనవరి 24(మన వార్త ప్రతినిధి జీ మురళి)**పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో ఒక్క రేషన్ కార్డు అయినా ఇవ్వలేదని, రేషన్ కార్డు ఇవ్వని బిఆర్ఎస్ నాయకులు అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులను అందజేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం శోచనీయమని, రేషన్ కార్డులపై బిఆర్ఎస్ నాయకులు ప్రభుత్వాన్ని నిందించడం విడ్డూరంగా ఉందని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి నాని యాదగిరి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన గజ్వేల్ లో విలేకరులతో మాట్లాడుతూ పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వంపై ఇలాంటి చౌకబారు విమర్శలు చేస్తున్న బిఆర్ఎస్ నాయకుల మాటలను ప్రజలు ఎవరు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వం జనవరి 26 నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నాలుగు పథకాలను పార్టీలకు అతీతంగా అర్హులు అందరికి వర్తింప చేస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల విషయంలో ప్రజలు ఎవరు ఆందోళన చెందవద్దని, అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందుతాయని నాయిని యాదగిరి తెలిపారు. గ్రామాలలో గ్రామసభలు, పట్టణాలలో వార్డు సభలు జరుగుతున్నాయని ఆయా పథకాలకు అర్హులైన వారు సభల వద్దకు వెళ్లి అధికారులకు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అన్ని పథకాల కోసం లబ్ధిదారులను గ్రామ, వార్డు సభల్లోనే ఎంపిక చేస్తారని, అర్హత ఉండి జాబితాలో పేర్లు రాని వారు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని, ప్రజలకు అందిస్తున్న సంక్షేమ ఫలాలను జీర్ణించుకోలేని ప్రతిపక్ష పార్టీల నాయకుల విషప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. పది సంవత్సరాలలో ఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇవ్వని బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలపై విమర్శలు చేస్తూ రాజకీయ లబ్ధి కోసం పాకులాడుతున్నారని, సభల వద్ద ప్రజల పక్షాన మొసలి కన్నీరు కారుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు భరోసా పథకం ద్వారా ప్రస్తుతం ఉన్న పదివేల రూపాయలను 12 వేలకు పెంచడం జరిగిందన్నారు. భారతదేశంలోనే మొదటి సారిగా భూమిలేని ఉపాధి హామీ రైతు కూలీలకు సంవత్సరానికి 12000 రూపాయలను ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ప్రభుత్వంకు ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను అర్హులు అందరికీ అందిస్తుందన్నారు. ఇప్పటికే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అందిస్తున్నామని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తును పొందుతున్నామని, 500 కు గ్యాస్ తీసుకుంటున్నామని, ఐదు నుంచి పది లక్షల వరకు ఆరోగ్యశ్రీని పెంచుకున్నామని నాయిని యాదగిరి గుర్తు చేశారు. రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ జరిగిందని, ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే 55 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ అందజేసి ఎప్పుడూ లేనివిధంగా రైతుల ఖాతాల్లో 48 గంటల్లోనే ప్రభుత్వం డబ్బులను జమ చేసిందని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధిని సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని, ఈ నాలుగు పథకాలను కూడా ప్రభుత్వం అర్హులకు అందజేసి విజయవంతంగా అమలు చేస్తుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై, సంక్షేమ పథకాల అమలుపై బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న విమర్శలను ఎవరు పట్టించుకోవద్దని విజ్ఞప్తి చేశారు.

# భద్రతే మన బాధ్యత..



**జమ్మికుంట, జనవరి 24( మన వార్త ప్రతినిధి):**
హుజూరాబాద్ పట్టణం పరిధిలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నిర్వహిస్తున్న జాతీయ రోడ్డు భద్రతా మహోత్సవాలు లో భాగంగా మరియు డ్రైవర్స్ డే సందర్భంగా హుజూరాబాద్ డిపో మేనేజర్ రవీంద్రనాథ్ ఆధ్వర్యం లో రోడ్డు భద్రత గురించి అవగాహన కల్పిస్తూ విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ డ్రైవింగ్ సమయం లో జాగ్రత్త అవసరమని,మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే ప్రమాదాల బారిన పడతారని చెప్పారు.భద్రతే మనందరి బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డ్రైవర్స్ తో పాటు ఆటో డ్రైవర్ల కు పూలతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది ఎంఎఫ్ సమ్మయ్య,హెడ్ గార్డ్ రవీందర్, ఎస్ఐ ఆర్ ఎస్ ఫణి, సాగర్,రమేష్, డిఎస్ రెడ్డి, ఎంవిరెడ్డి, సాయిచరణ్, ఐల్లయ్య,సుమంత్,విద్యార్థులు, ఉపాధ్యాయులు,మరియు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలి



**-ఆర్టిఏ మంచిర్యాల జిల్లా మెంబర్ అంకతి శ్రీనివాస్...**

లక్షెట్టిపేట (మన వార్త రిపోర్టర్ మధు చారి) లక్షెట్టిపేట మంచిర్యాల జిల్లా ఆర్టిఏ మెంబర్ఎంపికైన అంకతి శ్రీనివాస్ కి మున్సిపాలిటీ మరియు మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారుకాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న ప్రతీ కార్యకర్తకు కచ్చితంగా న్యాయం జరుగుతుందని అంకతి శ్రీనివాస్ తెలిపారుఇటీవల రోడ్డు అధారిటీ మెంబర్ గా పదవి చేపట్టటం జరిగింది అని నమ్మిన ప్రతి కార్యకర్త కు మన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు డీసీసీ అధ్యక్షురాలు సురేఖ చూసుకుంటారు అని,ముందు ముందు రోజుల్లో కార్యకర్తలకు స్థానిక సంస్థ ఎన్నికల్లో గాని వారికి తగిన పదవులు కలిపిస్తు వారికీ కచ్చితమైన బావిషతు కలిపిస్తారు మన ఎమ్మెల్యే అని దీనికి ప్రతి కార్యకర్త పార్టీ కోసం పని చేయాల్సిన అవసరం ఉంది అని అన్నారు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని సూచన చేశారు.గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు ఇంకా ప్రజల ప్రభుత్వం కార్యకర్త లను కాపాడుకునే పార్టీ కాంగ్రెసు పార్టీఅని కొనియాడారు ఈ కార్యక్రమం లో మున్సిపాలిటీ అధ్యక్షులు ఎండి ఆరిఫ్ మండల అధ్యక్షులు పింగిలి రమేష్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నలిమేలా రాజు, అమీర్ మాజీ ఎంపీపీ అన్నం చిన్నాన్న,అమీర్, హాజీ, కిషన్ ఉపాధ్యక్షులు దేవాందర్ రెడ్డి మాజీ ఎంపీటీసీలు సర్పంచులు కార్యాకర్తలు పాల్గొన్నారు.

# 10 సంవత్సరాలలో చేయని పని సంవత్సర కాలంలో చేసి చూపెడుతున్నాం



**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరుశురాం రావు...**

**జమ్మికుంట, జనవరి 24( మన వార్త ప్రతినిధి):**
గెలిచిన దగ్గర నుండి ఎంతసేపు మీడియాలో హైలెట్ కావడం కోసం ప్రయత్నం చేయడమే తప్ప మరి పది సంవత్సరాల్లో టిఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేసిందనే సోయి లేకుండా ప్రభుత్వం పై విమర్శలు చేస్తున్న హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ని చూస్తే జనాలు సిగ్గుతో తలదించుకుంటున్నారని పది సంవత్సరాలు అధికారంలో ఉండి చేయలేనిది ఒక్క సంవత్సర కాలంలోనే అన్ని కావాలని ప్రభుత్వం పైన నిత్యం విమర్శలు చేస్తూన్న కౌశిక్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరమనేని పరుశు రామ్ రావు హెచ్చరించారు. నీ నాటకాలు ఇలానే కొనసాగినట్లయితే నియోజకవర్గంలో జనాలు తరిమి కొట్టే రోజులు వస్తాయని, నోరు ఒళ్ళు అదుపులో పెట్టుకొని మాట్లాడితే బాగుంటుందని అన్నారు. గత ప్రభుత్వం 10ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. సంక్షేమ పథకాల అమలును జీర్ణించుకోలేక ప్రభుత్వం పై లేనిపోని ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని ఆరోపించారు. అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వం లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీరమనేని పరశురాం రావు యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షుడు బుడిగే శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, సీనియర్ నాయకులు కల్లేపల్లి జంపయ్య, రావుల నందం, గాదె వీరగోపాల్, చింతల శ్రీనివాస్, బొక్కల గోపి, యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ పైడిపల్లి వెంకటేష్, మ్యాక మల్లయ్య, మారేపల్లి ప్రశాంత్, మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పుల్లూరి స్వప్న- సదానందం లపై కోర్టు తీర్పు..



**జమ్మికుంట, జనవరి 24( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా ప్రకటించిన పుల్లూరి స్వప్న-సదానందం పై హైకోర్టులో వేసిన కేసు కొట్టివేస్తూ పుల్లూరి స్వప్న తల్లిదండ్రులిద్దరు దళితులే అని చెప్పి హైకోర్టు చెప్పడంతో సదానందం సన్నిహితులు,పలువురు నాయకులు,అభిమానులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ జమ్మికుంట గాంధీ చౌరస్తాలో బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు.